ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# వింటేజ్ బాక్స్ స్టేడియం ఘనంగా ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(ఉప్పల్):
ఉప్పల్ భగయత్ లో వింటేజ్ బాక్స్ స్టేడియం నూతనంగా ప్రారంభించారు.యువత క్రీడారంగంలో గల్లి స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలి:భరత్,వంశీ
ఈ ప్రారంభోత్సవ సందర్భంగా స్టేడియం నిర్వాహకులు మాట్లాడుతూ, టోర్నమెంట్ లలో క్రికెట్ వాలిబాల్,టెన్నిస్ ఇతర ఆటల క్రీడలకు మా వింటేజ్ బాక్స్ స్టేడియంలో ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోగలరని స్టేడియం నిర్వాహకులు తెలుపుతూ,ప్రతి ఆటకు ఒక గంట గంటకు 700/ రూపాయల చోప్పున రుసుము చెల్లించి యువత ఏ ఆటలైన వాడుకోవచ్చని యూవకులు క్రీడా రంగంలో గల్లి స్థాయి నుండి రాష్ట్ర,మరియు జాతీయ స్థాయిలో రానించి,తమ ప్రతిభను గుర్తింపు తీసుకురావాలని క్రీడాకారులకి ఎల్లప్పుడు మా ప్రోత్సాహం ఉంటుందని, నిర్వాహకులు భరత్, వంశీ అన్నారు. ఈకార్యక్రమంలో మురళీధర్ రెడ్డి,వేణు వికాస్ రెడ్డి,కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

# యువత క్రీడారంగంలో గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలి..

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి..

### చేగూరు జిల్లా పరిషత్ పాఠశాలలో వాలీబాల్ గ్రౌండ్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి హాజరు..

ప్రజావినికిడి,(నందిగామ):
చేగురు గ్రామంలో చేగుర్ వాలిబాల్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న 9వ ఉమ్మడి జిల్లా స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ మరియు వాలిబాల్ గ్రౌండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలోని యూవకులు క్రీడా రంగంలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర,మరియు జాతీయ స్థాయిలో రానించి,తమ గ్రామాలకి మంచి గుర్తింపు తీసుకురావాలని క్రీడాకారులకి ఎల్లప్పుడు తనవంతు ప్రోత్సాహం ఉంటుందని, అంతేకాకుండా వాలి బాల్ గ్రౌండ్ నిర్మాణ దాత బంట్టారం మల్లేష్ గౌడ్ ని అలాగే టోర్నమెంట్ నిర్వాహకులను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో చేగురు మాజీ సర్పంచ్ సంతోష విట్టల్,చేగురు పిఎసిఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్,బండన్ గూడ మాజీ సర్పంచ్ కుమార్,బండ మల్లేష్, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.






# సోషల్ మీడియాలో.. గీత దాటితే వాతే

హైదరాబాద్,ఆగస్టు10 ప్రజావినికిడి,:
: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సోషల్‌మీడియాపై పోలీసుశాఖ మరింత నిఘా పెంచింది. వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్ట్రా, యూట్యూబ్‌లలో అసభ్యకర, అవమానకర, ఇరు వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.
రాష్ట్రంలో సోషల్‌మీడియా గీత దాటితే కేసులు నమోదు చేసేందుకు సీఐడీ నేతృత్వంలో ప్రత్యేక విభాగం నిరంతరం నిఘా సారిస్తోన్నట్లు పోలీసులు చెబుతున్నార. దేశంలో ఎక్కడో జరిగిన సంఘటనను ఈ ప్రాంతంలో జరిగినట్లు తప్పుడు సమాచారంతో పోస్టులు పెట్టడం, ఒక వీడియోకు మరో వ్యక్తి సంభాషణలను జోడించి గ్రూపుల్లో వైరల్ చేసే వారిని గుర్తించే పనిలో పడ్డాయి. పోలీసు శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐడీ, ఇంటెలిజెన్స్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వివాదాస్పద పోస్టులు పెట్టిన వ్యక్తులతో పాటు దానిని ఇతర గ్రూపులకు ఫార్వర్డ్ చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. ముఖ్యంగా గ్రూప్ అడ్మిన్‌పై సైతం చట్టపరమైన



చర్యలు తీసుకునేందుకు పోలీసులు దృష్టి సారించారు. సోషల్ మీడియా పోస్టుల వివరాలను ప్రత్యేక బృందాలు సేకరించి వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించే పనిలో నిమగ్నమయ్యారు. ఏదైనా అభ్యంతరకరమైన పోస్టు వచ్చిన వెంటనే దాని వివరాలు, ఆ పోస్టును ఎవరు పెట్టారు? వారు ఏ ప్రాంతానికి చెందిన వారు, ఆ పోస్టు వల్ల ప్రజల మనోభావాలు ఎలా దెబ్బతింటాయన్న కోణంలో సైతం సీఐడీ పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు.
రాష్ట్రంలో సోషల్ మీడియాపై నిఘా పెంచి మోసాలను అడ్డుకోవాలని పోలీసులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.
వీరిపై ఐటీ చట్టం కింద బుల్లిషీట్‌లు తెరుస్తామని, అవరమైతే రౌడీ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని పోలీసులు పేర్కొంటున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే ఆ పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామన్నారు.
రెచ్చగొట్టే పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం, షేర్ చేయడం కూడా నిషిద్ధమన్నారు.
ఇక రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందని, అసభ్యకరమైన పోస్టులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలో పొలిటికల్ సెన్సిటివ్ లాంగ్వేజ్, పొలిటికల్ అఫెన్సివ్ లాంగ్వేజ్ వాడుతున్న వారిని గుర్తించి సైబర్ బుల్లీ షీట్లు తెరుస్తామన్నారు.సామాజిక మాధ్యమాలలో నకిలీ ఖాతాలు, మారుపేర్లతో పోస్టులు పెట్టేవారిని గుర్తించే సాంకేతికత తమ దగ్గర ఉందని, అసభ్యకర, అశ్లీల, అవమానకర పోస్టులు పెట్టేవారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని పోలీసులు తేల్చిచెబుతున్నారు.

